క్లుప్తంగా

సోమప్ప ఆలయానికి కోడె దూడ బహూకరణ



ఆలయానికి కోడె దూడ ఇస్తున్న గజ్జి వెంకన్న- వెలమంచమ్మ దంపతులు

నేరేడుచర్ల : మండలంలోని సోమారం గ్రామ పరిధిలోని సోమప్ప దేవాలయానికి ఉట్లపల్లి గ్రామానికి చెందిన గజ్జి వెంకన్న- వెలమంచమ్మ దంపతులు శనివారం కోడె దూడను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, వైస్ చైర్మన్ లొడంగి లక్ష్మయ్య, పెండెం సైదులు, సోమయ్య, పూజారి ఇరువంటి శ్రీనివాసాచారి తదితరులు ఉన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు



జానలదిన్నలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటున్న గ్రామస్తులు

నేరేడుచర్ల : మండలంలోని జానలదిన్నలో గ్రామస్తులంతా కలిసి శనివారం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుడు తక్కెళ్ల నాగార్జున మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో కుసుమ సోమిరెడ్డి, చాడ కృష్ణారెడ్డి, రాపోలు లక్ష్మీనారాయణ, పోలే వెంకటేశ్వర్లు, సుందరయ్య తదితరులు ఉన్నారు.

సాగర్ నీటిని విడుదల చేయాలి

నడిగూడెం : సాగర్ నీటిని విడుదల చేసి చెరువులను నింపాలని రైతు సంఘం సీనియర్ నాయకుడు ఏనుగుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నడిగూడెం మండలంలోని రామాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే బోర్లు, బావులలో భూగర్భ జలాలు అడుగంటాయని, అదేవిధంగా సాగర్ కాలువ కింద సాగు చేసిన పొలాలు చివరి దశలో ఉన్నాయని, ఈ సమయంలో సాగర్ నీటిని విడుదల చేస్తే రైతులకు ఉపయోగంగా ఉంటుందన్నారు.

తొలిదశ ఉద్యమకారులను ఆదుకోవాలి

హుజూర్‌నగర్ : తెలంగాణ తొలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని నియోజకవర్గ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు ముత్తినేని వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఉద్యమకారులకు ఉచిత వైద్యం, ఇంటి స్థలం అందజేయాలని కోరారు. 1969 ఉద్యమకారులను గత కేసీఆర్ ప్రభుత్వం విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఉద్యమకారులను గుర్తించాలని ఆయన కోరారు.

బంజారాల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్



సంత్ సేవాలాల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గిరిజనులు

నేరేడుచర్ల : బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ అని బంజారా భక్తి పాటల మాంత్రికుడు డాక్టర్ సోమ్లాదాదా సీక్యాడి అన్నారు. నేరేడుచర్ల మండలంలోని బురుగులతండాలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలుశనివారం ముగిశాయి. ఈ కార్యక్రమాన్ని సోమ్లా దాదా సీక్యాడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భోగ్ భండార్ కార్యక్రమం నిర్వహించారు. సంత్ సేవాలాల్ చిత్రపటాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొండ కోనల్లో, మైదాన ప్రాంతాల్లోని తండాల్లో జీవిస్తున్న గిరిజనులు, లంబాడీల జీవితాలను ప్రభావితం చేసిన వ్యక్తి సేవాలాల్ అని కొనియాడారు. కార్యక్రమంలో రమేష్ మహారాజ్, బల్లారి రాములునాయక్, హమ్ బంజారా రామ్ లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

నేరుగా రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలి

గరిడేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మొత్తం నగదు చెల్లించాలన్నా, ఒకవేళ చెల్లించి గ్యాస్ సిలెండర్ తీసుకుంటే ఆ తర్వాత బ్యాంకు ఖాతాలలో జమ అయిన పైసలను బ్యాంకులకు వెళ్లి తీసుకోవాలన్నా పేదలు ఇబ్బందులు పడతారని తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

తుంగతుర్తి : మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ప్రిన్సిపల్ నీలారాణి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల కళాశాలలో కేక్‌కట్ చేశారు. మహిళా ఉపాధ్యాయులను, సిబ్బందిని సన్మానించారు. ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా



హుజూర్‌నగర్ : హౌసింగ్ కాలనీ పనులపై కలెక్టర్ వెంకట్రావ్, అధికారులతో చర్చిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్ : ఉత్తమ్‌ను గజమాలతో సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు

- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కోదాడ : కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలు తనకు రెండు కళ్లలాంటివని, రెండు చోట్ల అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం కోదాడలో ఆయన పర్యటించారు. పట్టణంలో సుమారు రూ.5 కోట్ల వ్యయంతో పునర్నిర్మిస్తున్న రామాలయాన్ని ఆయన సందర్శించారు. ఆలయ పనుల గురించి ధర్మకర్తలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. విగ్రహ ప్రతిష్ఠాపన ఆహ్వాన పత్రికను ధర్మకర్త నాగుబండి రంగా మంత్రికి అందజేశారు. అనంతరం ఆయన సాలర్‌జంగ్ పేటలో రూ.5 కోట్లతో నిర్మించనున్న ఈద్గా అభివృద్ధి, షాదీఖానా నిర్మాణ స్థలాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, ఎంపీపీ మల్లెల రాణి, జెడ్పీటీసీ కృష్ణకుమారి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ఏర్నేని బాబు, వంగవీటి రామారావు, బషీర్, అల్తాఫ్ హుస్సేన్, ఈదుల కృష్ణయ్య, గరిణె శ్రీధర్, రామినేని శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



కోదాడ : ఈద్గా, షాదీఖానా నిర్మాణ స్థలాలను పరిశీలిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని హౌసింగ్ కాలనీ నిర్మాణ పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన హుజూర్‌నగర్‌లోని రామస్వామి గట్టు వద్ద హౌసింగ్ కాలనీని సందర్శించి రూ.70 కోట్లతో చేపట్టాల్సిన 2,160 ఇళ్లకు సంబంధించి మిగిలిన పనులపై కలెక్టర్ వెంకట్రావ్‌తో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇసుక ఇతర నిర్మాణ సామగ్రిని సమకూర్చుకుని వెంటనే పనులు మొదలు పెట్టాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కోర్టు కాంప్లెక్స్ కోసం రూ.5 ఎకరాలు కేటాయించాలని న్యాయవాదుల సంఘం సభ్యులు కోరుతున్నారని అందుకు అనువైన స్థలం పరిశీలించాలని కలెక్టర్, ఆర్డీఓ శ్రీనివాసులకు సూచించారు. వారి వెంట హౌజింగ్ ఈఈ విజయ్‌సింగ్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేస్తున్నాం

రాజకీయాలకు సంబంధం లేకుండా అన్ని వర్గాలతో కలిసి అభివృద్ధిలో ముందుకు సాగుతున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని టౌన్ హాల్‌ను ఆయన పరిశీలించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టౌన్ హాల్ సుందరీకరణ, కోటి రూపాయలతో ప్రహరీ ఎత్తు పెంచడం, వంటగది నిర్మాణం, కొత్త సౌండ్ సిస్టం ఏర్పాటు, పార్కింగ్, ఇతర సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. పట్టణంలోని ప్రధాన రహదారులకు 5.30 కోట్లు మంజూరు చేసినట్లు అలాగే పైప్‌లైన్‌ల నిర్మాణం, డ్రెయిన్స్ రిపేరు వెంటనే పూర్తి చేయాలని, గ్రంథాలయ నిర్మాణ పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. మిగిలిన రింగ్ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రూ 2.25 కోట్లతో సిటీస్కాన్ మిషన్ మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం క్రిస్టియన్ శ్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించి రూ.50 లక్షలతో చేపట్టబోయే పనులపై కమిటీ సభ్యులు, అధికారులతో చర్చించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్‌చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, నాయకులు యరగాని నాగన్న, డీవీ, దొంతగాని శ్రీనివాస్, తన్నీరు మల్లికార్జున్, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి కౌన్సిలర్లు, అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోర్టుకు స్థలం పరిశీలించాలని ఆదేశాలు

హుజూర్‌నగర్ : పట్టణంలో కోర్టుకు అనుకూలమైన స్థలం పరిశీలించాలని కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ తెలిపారు. శనివారం హుజూర్‌నగర్‌లోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంత్రిని గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్‌కు జిల్లా న్యాయస్థానం మంజూరు కావడం, ఇక్కడ కోర్టుల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఆధునిక వసతులతో నూతన కోర్టు భవనాన్ని, న్యాయమూర్తుల నివాస గృహాలు నిర్మించేందుకు స్థలం కావాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రామిరెడ్డి కోరడంతో ప్రభుత్వ భూమిలో ఐదు ఎకరాల స్థలాన్ని కోర్టుకు అనుకూలమైన ప్రదేశంలో కేటాయించాలని కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, అధికార ప్రతినిధులు సాముల రామిరెడ్డి, కాల్వ శ్రీనివాసరావు, మహబూబ్‌నగర్ జిల్లా వినియోగదారుల ఫోరం జిల్లా న్యాయమూర్తి ఎస్.అనురాధ, న్యాయవాదులు ఎస్ఎస్ఆర్, అంబటి శ్రీనివాసరెడ్డి, నట్టె సత్యనారాయణ, కె.బాలకృష్ణ, రేణుక దేవి రమాదేవి, దీపిక, ప్రదీప్తి, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

శివాలయంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పూజలు

మేళ్లచెరువు : మండల కేంద్రంలో శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా శనివారం రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అర్చకులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించి స్వామివారి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వద్దిరాజు రవిచంద్రను సన్మానిస్తున్న శివాలయ అధికారులు

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

కోదాడ : మహిళా దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా మహిళలకు ఊరట కలిగించేలా కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరను వంద రూపాయలు తగ్గించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో శనివారం కోదాడలోని తెలంగాణ తల్లి సెంటర్‌లో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు నూనె సులోచన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో పేద ప్రజలు, మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలు మోదీని మరోసారి ప్రధానిని చేయడానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కనగాల నారాయణ, వంగవేటి శ్రీనివాసరావు, చిట్టిబాబు, చిలుకూరి శ్రీనివాస్ యరగాని రాధాకృష్ణ, పురుషోత్తం, లక్ష్మి, రేణుక, మునగాల శ్రీనివాస్, సత్యనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

మహిళా సాధికారతతో సమాజ పురోభివృద్ధి

హుజూర్‌నగర్‌రూరల్ : మహిళా సాధికారతతో సమాజ పురోభివృద్ధి సాధ్యమవుతుందని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ మండలంలోని అమరవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో ఆయన మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని కోరారు. అనంతరం వైస్ ఎంపీపీ సింగతల సైదమ్మ, కార్యదర్శి నిమ్మల కవిత, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలను ఆయన శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, జీపీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

నేరేడుచర్ల : నేరేడుచర్ల పట్టణంలోని ఎస్ఆర్‌కె అపార్ట్‌మెంట్‌లో శుక్రవారం రాత్రి వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహిళలకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి న్యాయవాది అనూష, ఉపాధ్యాయురాలు జగిని సర్పకుమారి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ డిస్ట్రిక్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అరుణకుమారి, జోన్ చైర్మన్ వీరవల్లి శ్రీలత, భాగ్యలక్ష్మి, జ్యోతి, పద్మ, కళావతి తదితరులు ఉన్నారు.



నేరేడుచర్ల : వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సన్మానిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

మునగాల : మునగాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. శనివారం మండల కేంద్రంలోని సుందరయ్య స్మారక భవనంలో మండల కమిటీ సభ్యుడు షేక్ సైదా అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో యాసంగి సీజన్‌లో పంటపొలాలు పూర్తిగా ఎండిపోవడంతో రైతాంగానికి నష్టాలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిపోయిన వరి పొలాలకు ఎకరాకు రూ.20వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన సేవా కేంద్రాల్లో గృహజ్యోతికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామ పంచాయతీలలో కార్యదర్శుల ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం, వీరబోయిన వెంకన్న, డి.స్టాలిన్‌రెడ్డి, జ్యోతి, వెంకటాద్రి, బోళ్ల కృష్ణారెడ్డి, బోనాల మంగయ్య, ఆరె.రామకృష్ణారెడ్డి, అనంతు గుర్వయ్య పాల్గొన్నారు.

బేతవోలు రోడ్డుకు మోక్షం



డబుల్ లేన్‌గా మారనున్న బేతవోలు రోడ్డు

- డబుల్ లేన్‌గా మార్చేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- రూ. 16 కోట్ల నిధులు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

చిలుకూరు : మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ బేతవోలు రోడ్డుకు మోక్షం కలిగింది. ఈ రోడ్డు సింగిల్ లేన్ నుంచి డబుల్ లేన్ రోడ్డుగా మారనుంది. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల సహకారంతో నిధులు కూడా మంజూరు అయ్యాయి. కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై చిలుకూరులోని బేతవోలు క్రాస్ రోడ్డు నుంచి బేతవోలు వరకు 8 కిలోమీటర్ల మేర డబుల్ లేన్ బీటీ రోడ్డుగా కానుంది.

తొలగనున్న ఇబ్బందులు..

ప్రస్తుతం సింగిల్ రోడ్డుగా ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డుపై మండల పరిధిలోని బేతవోలు, జెర్రిపోతులగూడెం, ఆచార్యులగూడెం, చెన్నారిగూడెం, పోలేనిగూడెం, కొండాపురం, మాధవగూడెం తదితర గ్రామాలకు చెందిన ప్రజలు వివిధ పనుల నిమిత్తం ప్రయాణం చేస్తుంటారు. దీంతో ఈ రోడ్డు నిత్యం రద్దీగానే ఉంటుంది. అంతేకాకుండా ఈ ప్రాంతంలో వరి సాగు ఎక్కువగా ఉండడంతో లారీలు, వాహనాల రాకపోకలు నిత్యం ఉంటాయి.

పనులు త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు



బేతవోలు రోడ్డును డబుల్ లేన్‌గా మార్చేందుకు రూ.16 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్డు సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం. – ఎస్.పద్మావతిరెడ్డి, ఎమ్మెల్యే, కోదాడ

7 మీటర్ల వెడల్పు బీటీ రోడ్డుగా..

కాగా, బేతవోలు రోడ్డు వెడల్పు 7 మీటర్లు బీటీగా ఉంటుంది. రోడ్డుకు ఇరు పక్కల 3 మీటర్లు మట్టి రోడ్డు ఉంటుంది. మొత్తం 33 ఫీట్లు రోడ్డుగా మారనుంది. అయితే ప్రస్తుతం ఈ రోడ్డు సింగిల్ లేన్ (10 ఫీట్లు) వరకు బీటీ ఉంది. అయితే ప్రస్తుతం డబుల్ లేన్ రోడ్డు కోసం భూ సేకరణ చేయాల్సిన అవసరం లేదు. డబుల్ లేన్‌కు సరిపడా భూమి ఉంది. కనుక పనులు త్వరితగతిన పూర్తికానున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. టెండర్లు పూర్తి చేసి ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు త్వరితగతిన పనులు ప్రారంభించనున్నట్లు ఆర్అండ్‌బీ ఏఈ సత్యనారాయణ తెలిపారు.

కత్తి ఉపేందర్‌కు టీఎమ్మార్పీఎస్‌తో సంబంధం లేదు

భానుపురి : నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు చెబుతున్న కత్తి ఉపేందర్‌కు టీఎమ్మార్పీఎస్‌తో ఎలాంటి సంబంధం లేదని టీఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు తప్పెట్ల శ్రీరాములు మాదిగ అన్నారు. శనివారం పట్టణంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్టల శ్రవణ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన టీఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లాస్థాయి విస్తృత సమావేశంలో మాట్లాడారు. అనంతరం నూతన పట్టణకమిటీని ఎన్నుకున్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శిగా పంతం సతీష్, యూత్ అధ్యక్షులుగా వల్దాసు అవినాష్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు నకిరేకంటి సైదులు, బొడ్డు సైదాక్క, మీసాల శివరాంకృష్ణ, మధు, అశోక్ ఉన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం



నేరేడుచర్ల : సోమప్పలో స్వామివారి కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులు



నేరేడుచర్ల : సోమప్ప దేవాలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నేరేడుచర్ల : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం తెల్లవారుజామున నేరేడుచర్ల పట్టణం, మండలంలోని శివాలయాల్లో శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని వేదపండితుల మంత్రోత్సవాల నడుమ వైభవంగా నిర్వహించారు. సోమప్ప దేవాలయంలో ప్రధాన పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, వేదపండితులు సాగి నర్సింహామూర్తి, దుర్గాప్రసాద్ శర్మ, శ్రీపాదశర్మలు, నేరేడుచర్లలోని అన్నపూర్ణ ఆలయంలో అర్చకుడు ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ, దిర్శించర్లలోని శివాలయంలో శివపార్వతుల కల్యాణం జరిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్‌లు చిత్తనూరు సత్యనారాయణ, రాచకొండ కోటేశ్వర్‌రావు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో మహాశివరాత్రి ఉత్సవాలు కొనసాగాయి. మఠంపల్లి, రఘునాథపాలెం, యాతవాకిళ్ల, పెదవీడు, చౌటపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం రాత్రి శివ పార్వతుల కల్యాణం మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శనివారం స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. అర్చకులు, గ్రామపెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

చిలుకూరు : మండలంలోని బేతవోలు, నారాయణపురం గ్రామాల్లో శనివారం శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివార్లను ఊరేగించారు. నారాయణపురంలోని కంతమహేశ్వరస్వామి ఆలయం వద్ద అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, సీపీఐ రాష్ట్ర నాయకులు గన్నా చంద్రశేఖర్, మండవ వెంకటేశ్వరరావు, బూర వెంకటనారాయణ, లక్ష్మీనారాయణ, నర్సింహారావు ఎంపీటీసీ మండవ శైలజ, చిన్నా, మాజీ సర్పంచ్ తమను శంకర్ జానకీరామ్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని కీతవారిగూడెం, పొనుగోడు గ్రామాల్లో గల శివాలయాల్లో శుక్రవారం రాత్రి శివపార్వతుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారులు కొంపెల్లి కృష్ణశాస్త్రి, రామ కవచం సుబ్రహ్మణ్యశాస్త్రి, రాయపోలు శ్రీరామశర్మ, భద్రశర్మ, ఆలయ చైర్మన్లు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

శాంతినగర్‌లో మహా అన్నదానం

అనంతగిరి : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మండల కేంద్రంతో పాటు శాంతినగర్, గోండ్రియాల్లో శ్రీపార్వతీసమేతశ్రీరామలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శనివారం శాంతినగర్ శివాలయంలో బద్దం సిస్టర్స్ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, హరిహర అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ కొండపల్లి వాసు, ఎంపీటీసీ అనుషభాస్కర్, మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, బద్దం కృష్ణారెడ్డి, గునుకుల గోపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, దాసు, చిన్న వెంకటేశ్వరరావు, ప్రసాద్, రాఘవరెడ్డి, భద్రికగోపాల్‌రెడ్డి, నెహ్రూ, రాజు, ఆదాం, రామకోటయ్య, లక్ష్మారెడ్డి, సన్నారెడ్డి ప్రశాంతి హేమంత్‌రెడ్డి, ఈద గౌతమిరోషిరెడ్డి, యన్నం కీర్తిరామకృష్ణారెడ్డి, మట్టా కావ్య శ్రీప్రణీత్‌రెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.



గరిడేపల్లి : తాళిబొట్టు చూపుతున్న పూజారి



మఠంపల్లి : రఘునాథపాలెంలో స్వామివారి రథాన్ని లాగుతున్న భక్తులు

బ్రహ్మంగారి ఆలయంలో..

మునగాల : మండల కేంద్రంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ 46వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని పీఏసీఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ, అధ్యక్ష, కార్యదర్శులు ఇనుగుర్తి వీరాచారి, ముత్యాల కృష్ణమాచారి, సభ్యులు పాల్గొన్నారు.



చిలుకూరు : నారాయణపురంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



అనంతగిరి : శాంతినగర్‌లోని శివాలయంలో అన్నదానం చేస్తున్న దాతలు



మునగాల : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ

మేళ్లచెరువులో కబడ్డీ పోటీలు ప్రారంభం

మేళ్లచెరువు : మహా శివరాత్రి సందర్భంగా మేళ్లచెరువు మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలను పురస్కరించుకుని దేవాలయ ప్రాంగణంలో శనివారం రాష్ట్ర స్థాయి మహిళా, పురుషుల విభాగాల కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కబడ్డీ పోటీలను కోదాడ రూరల్ సీఐ రజితరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. పోటీలను తిలకించేందుకు క్రీడాకారులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మ, పోశం నర్సిరెడ్డి, వీరారెడ్డి, వెంకటరెడ్డి, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ క్రీడాకారులతో సీఐ.రజితారెడ్డి, తదితరులు

మాజీ మంత్రి హరీశ్‌రావు వైఖరిని ఖండిస్తున్నాం

సూర్యాపేటటౌన్ : ఉద్యోగుల వేతనాల పట్ల మాజీ మంత్రి హరీశ్‌రావు వైఖరిని ఖండిస్తున్నామని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, చింతారెడ్డి రామలింగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల పనితీరు, హక్కులను కాలరాసే విధంగా అవమానపరుస్తూ.. జీతాల గురించి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు.